ఆంధ్రజ్యోతి

బుధవారం 22-6-2011

## మానసిక వికలాంగులకు చేయూత



మాట్లాడుతున్న బేబీనాయన

బొబ్బిలి టౌన్, జూన్ 21(ఆన్‌లైన్): మానసిక వికలాంగులకు అన్ని విధా లా చేయూతనివ్వాలని మున్సిపల్ మాజీ చైర్మన్ ఆర్‌వికె రంగారావు అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఎన్‌జీవో భవనంలో సమిధ స్వచ్ఛంద సంస్థ, ఢిల్లీకి చెందిన పబ్లిక్, హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మానసిక వికలాంగుల వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీమతి రంగశ్రీ కిషోర్ మాట్లాడుతూ మానసిక వికలాంగులు ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డి. వీర భద్రరావు, వైడీవీ నెట్‌వర్క్ అధ్యక్షుడు సీహెచ్ కృష్ణ, వైద్యు డు నాగరాజు డి. శ్రీనివాసరావు, సంస్థ కోఆర్డినేటర్ దాలినాయుడు పాల్గొన్నారు.

సాక్షి 24|7

విజయనగరం

బుధవారం 22-6-2011

వాతావరణం
గరిష్టం 34.4° కనిష్టం 27.0°

## మానసిక వికలాంగులకు సంపూర్ణ సహకారం



బొబ్బిలి రూరల్, న్యూస్‌లైన్: మానసిక వికలాంగులను ఆదుకోడానికి సంపూర్ణ సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బొబ్బిలి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్వీఎస్‌కేకే రంగారావు(బేబీనాయన)అన్నారు. స్థానిక ఎన్జీఓ హోమ్‌లో సంఘమిత్ర డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మానసిక వికలాంగుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభిం చిన బేబీనాయన మాట్లాడుతూ మానసిక వికలాంగులను అక్కున చేర్చుకుని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. అంగవైకల్యం, మానసిక వైకల్యంతో బాధపడుతుంటే వారి తల్లిదండ్రులు మానసిక స్థైర్యం కోల్పోయి బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ (ఢిల్లీ) చైర్మన్ రంగశ్రీ కిషోర్ మాట్లాడుతూ వికలాం గులకు సేవలు అందించడానికి ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ నాగరాజు వంద మంది మానసి క రోగులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైడీఓ నెట్‌వర్క్ అధ్యక్షుడు సీహెచ్.కృష్ణ, సమిధ సంస్థ అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, ప్రతినిధులు దాలినాయుడు,జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త

బుధవారం 22 జూన్ 2011 12 పేజీలు

# మానసిక వికలాంగులకు భరోసా ఇవ్వాలి

## బేబీనాయన పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న బేబీనాయన

బొబ్బిలి, జూన్ 21 ప్రభాతవార్త

సమాజంలో మానసిక వికలాంగులు ఆత్మన్యూనతకు, హేళనకు గురికాకుండా వారికి గట్టి భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని మునిసిపల్ మాజీ ఛైర్మన్ బేబీనాయన అన్నారు. స్థానిక ఎన్‌జిఓహోంలో మంగళవారం సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో న్యూఢిల్లీకి చెందిన పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో మానసికవికలాంగులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బేబీనాయన మాట్లాడుతూ ప్రత్యేకంగా మానసిక వికలాంగులకు ఈ తరహా వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఢిల్లీకి చెందిన ఫౌండేషన్ ప్రతినిధి రంగశ్రీకిషోర్ మాట్లాడుతూ ఫౌండేషన్ లక్ష్యాలను



మానసిక వికలాంగులు

వివరించారు. మానసిక నిపుణులు డాక్టర్ నాగరాజు సుమారు 70 మంది రోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారాది గ్రామ సర్పంచ్ అల్లాడ భాస్కరరావు, సమిధ సంస్థ ముఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి డి.వీరభద్రరావు, వైడిపి నెట్‌వర్క్ అధ్యక్షుడు సిహెచ్‌కృష్ణ, సిఎఫ్ఐ ప్రతినిధి శ్రీదేవి, డి.శ్రీను, ధాలినాయుడు, జనార్దన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం

ప్రజాశక్తి

8 పేజీలు బుధవారం 22-6-2011




వైద్యశిబిరంలో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ ఛైర్మన్ బేబినాయన

# 'మానసిక వికలాంగుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలి'

ప్రజాశక్తి-బొబ్బిలి

మానసిక వికలాంగుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని మున్సిపల్ మాజీ ఛైర్మన్ బేబినాయన అన్నారు. ఎన్‌జిఓ కార్యాలయంలో మంగళవారం సమిధ స్వచ్ఛందసంస్థ, జాతీయ ఆరోగ్య ఫౌండేషన్, విశాఖ కెజిహెచ్ మానసిక చికిత్సా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మానసిక ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక వికలాంగుల మనస్తత్వాన్ని అర్థం చేసుకుంటే ఆ వ్యాధిని వేగంగా గుర్తించవచ్చన్నారు. తద్వారా రోగులకు సరైన వైద్యం అందించవచ్చున్నారు. మానసిక వికలాంగుల లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. మానసిక వైద్యశిబిరం నిర్వహించి ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమన్నారు. జాతీయ ఆరోగ్య ఫౌండేషన్ ప్రతినిధి రంగశ్రీ కిషోర్ మాట్లాడుతూ నిద్రకు సంబంధించిన సమస్యలు, ఏ పనిమీద ధ్యాస లేకపోవడం, నిర్లక్ష్యం వహించడం, సంఘ తీరుతెన్నులకు వ్యతిరేకంగా ప్రవర్తించడం, కొట్టడం, తిట్టడం, హత్య, ఆత్మహత్యలకు సంబంధించిన విషయాలను ఆలోచించే లక్షణాలు ఉన్నవారు మానసిక రోగులని అన్నారు. అలాంటి లక్షణాలు ఉన్న ప్రతిఒక్కరిని మానసిక ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. సమిధ సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ మూర్ఛ రావడం, కాలు, చేతులు బలంగా కొట్టుకోవడం, ప్రవర్తనలో ఉన్నట్టుండి మార్పువస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. మానసిక వికలాంగులు మనోధైర్యంతో జీవించాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సూర్య
## విజయనగరం

22 జూన్ 2011 | బుధవారం | పేజీలు 12


# బుద్ధి మాంద్యానికి మేనరికాలే కారణం

- మానసిక వికలాంగుల సదస్సులో బేబినాయన
- ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



మానసిక రోగుల ఆరోగ్య శిబిరం సభలో మాట్లాడుతున్న బేబినాయన

బొబ్బిలిరూరల్, మేజర్‌న్యూస్: బుద్ధి మాంద్యానికి మేనరిక వివాహాలు కారణమని శాస్త్రీయ బద్ధ చికిత్స ద్వారా కొంత వరకు వీటిని నివారించవచ్చునని మాజీ మున్సిపల్ చైర్మన్ బేబినాయన అన్నారు. మంగళ వారం స్థానిక ఎన్‌జిఓ హోంలో పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సౌజన్యంతో సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానసిక వికలాంగులకు ప్రత్యేకించి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న సమిధి సంస్థ సేవలను కొనియాడారు. ముఖ్యంగా గ్రామాల్లో మానసిక రోగుల పట్ల వివక్షతో వ్యవహరిస్తారని ఇది సరైన పద్ధతికాదన్నారు. మానసిక రోగికి ఆత్మధైర్యం చెప్పాలన్నారు. ముఖ్యంగా మేనరిక వివాహాలు చేసుకోకుండా ఉండాలి తద్వారా మానసిక రోగుల సంఖ్యను తగ్గించుకోవచ్చని హితవు పలికారు. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ న్యూఢిల్లీ అధికారి ప్రతినిధి రంగశ్రీ కిశోర్ మాట్లాడుతూ మానసిక సమస్యలు నిర్భయంగా చర్చించుకోవచ్చన్నారు. మానసిక రోగిని నిర్బంధించడం వంటి పనులు మానుకుని వారిని మనలో వారిగా గుర్తించినపుడు వారిలో ఆలోచన శక్తి పెరిగి కొంత పరివర్తన చేకూరుతుందన్నారు. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆశయాలు, ఉద్దేశ్యాలను విపులంగా వివరించారు. సమిధ నిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ మానసిక జబ్బు లక్షణాలు, వాటిని గుర్తించడం మొదలగు అంశాలపై అగాహన కల్పించారు. సమిధ పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ మానసిక వికలాంగుల అభివృద్ధి కోసం, వారి ఆరోగ్య, ఆర్థికాభివృద్ధి కోసం సేవలు చేస్తున్నదని తెలిపారు. దీనిలో భాగంగా చిన్నచిన్న గ్రూపు సమావేశాలు, సమాచార సేకరణ, ప్రభుత్వ సదు పాయాలపై అవగాహన కల్పించి తద్వారా ఆధార ధ్రువపత్రాలు సేకరించడం గూర్చి వివరించారు. అనంతరం ప్రముఖ మానసిక వైద్యుల ప్రొఫెసర్ నాగరాజు సుమారు 70 మంది మానసిక రోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి తగిన సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైడిఓ నెట్‌వర్క్ పిడి కృష్ణ, సమిధి అధ్యక్షులు శ్రీనివాసరావు, వైడిఓ పిసి దాలినాయుడు, జనార్దన్, రాజా కళాశాల సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు.



శిబిరానికి హాజరైన మానసిక రోగులు

ఈనాడు
విజయనగరం
బుధవారం 22 జూన్ 2011 16 పే

# ఆరోగ్య పరిరక్షణకు చేయూత ముఖ్యం



ఆరోగ్య శిబిరంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ మాజీ ఛైర్మన్ బేబీనాయన

బొబ్బిలి: ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు సామాజిక సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ మాజీ ఛైర్మన్ బేబీనాయన అన్నారు. మంగళవారం స్థానిక ఎన్జీవోహోంలో మానసిక సమస్యలను గుర్తించేందుకు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బేబీనాయన మాట్లాడుతూ ప్రజల్లో మానసిక సమస్యలు అధికమయ్యాయన్నారు. చాలామంది పేదలు ఈ జబ్బులను వదిలించుకోలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని ప్రసంగించారు. ఇలాంటి రోగుల మానసిక సమస్యలను గుర్తించేందుకు ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటుచేయడం ఎంతో సంతోషకరమన్నారు. వైద్యాధికారి నాగరాజు శిబిరానికి వచ్చిన రోగులకు కౌన్సెలింగ్ చేశారు. ఏ తరహా వ్యాధితో ఇబ్బందిపడుతున్నారో గుర్తించారు. మానసిక వ్యాధికి ఉన్న కారణాలను విశ్లేషించారు. సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక కార్యకర్త నాయుడు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. పలు మండలాలకు చెందిన మానసిక రోగులంతా హాజరయ్యారు.